నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

సోమవారం 27 నవంబర్ 2023 | NIZAMABAD | పేజీలు : 16
MONDAY, NOVEMBER 27, 2023 | | PAGES



రథోత్సవానికి తరలివచ్చిన అశేష భక్తజనం

## అంగరంగ వైభవంగా రథోత్సవం

- గోవింద నామస్మరణతో మార్మోగిన నింబాచల క్షేత్రం
- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం
- రథోత్సవంలో పాల్గొన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

16



- రైతుబంధు విషయంలో పీసీసీ చీఫ్ తొండాట
- భూ యజమాని లేదా కౌలురైతు.. ఎవరికో ఒక్కరికే ఇస్తారట
- ఇప్పటిదాకా అందరికీ ఇస్తామన్న రేవంతం
- ఇప్పుడేమో మాట మార్చిన వైనం
- మండిపడుతున్న అన్నదాతలు

ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్

# కల్లబొల్లి కాంగ్రెస్

లోపలి పేజీల్లో..

**రైతులంటే సహజంగానే** కాంగ్రెస్‌కు ఇష్టముండదు. అన్నదాతకు అండగా ఉండాలన్న ఆలోచనే ఉండదు. అలాంటిది ఎన్నికల ముందు కర్షకులపై ఎన్నో హామీలు గుప్పించింది. రైతుబంధు అందరికీ ఇస్తామని, భూ యజమానులతో పాటు కౌలురైతులకు కూడా పెట్టుబడి సాయం ఇస్తామని ప్రకటించింది. కానీ ఎన్నికలు జరుగక ముందే ఆ పార్టీ మాట మార్చేసింది. భూ యజమాని లేదా కౌలురైతుల్లో ఎవరికో ఒక్కరికే రైతుబంధు ఇస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తాజాగా ప్రకటించడం హస్తం పార్టీ నైజాన్ని మరోసారి కళ్లకు కట్టింది. ఇన్నాళ్లూ అన్నదాతలను మభ్యపెట్టేందుకు యత్నించిన కాంగ్రెస్.. ఇప్పుడు తన రైతు వ్యతిరేక ధోరణిని బయటపెట్టింది. ఇప్పటికే మూడు గంటల కరెంట్, ధరణి ఎత్తివేత, రైతుబంధు వృథా అని పిచ్చి వ్యాఖ్యలు చేసి రైతుల ముందు పరువు తీసుకుంది. తాజాగా ఎవరో ఒక్కరికే రైతుబంధు ఇస్తామన్న రేవంతం వ్యాఖ్యలపై కర్షకులు మండిపడుతున్నారు. ఎన్నికలకు ముందే మాట మార్చిన పీసీసీ చీఫ్.. రేపు అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను కూడా ఇలాగే అటకెక్కిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌ను నమ్మేది లేదు.. కడుపులో పెట్టి చూసుకుంటున్న కేసీఆర్‌ను ఇడిసేది లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

– డిచ్‌పల్లి/ఆర్మూర్‌టౌన్/ సిరికొండ/మోర్తాడ్, నవంబర్ 26



నవీపేట్‌లో రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్

# తెలంగాణను మోసం చేసింది కాంగ్రెస్సే

**పోరాడి సాధించుకున్న** తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నిస్తున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ యాభై ఏండ్ల కష్టాలు పునరావృతామవుతాయని హెచ్చరించారు. తెలంగాణను మోసం చేసింది, ముస్లిం, మైనార్టీలను ముంచింది కాంగ్రెస్సేనని మండిపడ్డారు. బోధన్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి షకీల్ తరపున కవిత ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. షకీల్‌ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

– బోధన్/నవీపేట్, నవంబర్ 26

వివరాలు 16లో

- రాష్ట్రంలో చిచ్చుపెట్టేందుకు హస్తం యత్నం
- రాహుల్‌గాంధీ బిర్యానీ, పాన్ తిని వెళ్లారు..
- కాంగ్రెస్ వస్తే కరెంట్, రైతుబంధు, పింఛన్లు బంద్
- కార్ కా నిషాన్ - తెలంగాణ కా షాన్
- మూడోసారి గెలిపిస్తే ప్రతి బీడీ కార్మికురాలికీ పింఛన్
- భూమిలేని పేద మహిళలకు రూ. 3 వేలు
- జాన్కంపేట్, నెహ్రూనగర్, నవీపేట రోడ్‌షోల్లో ఎమ్మెల్సీ కవిత
- షకీల్‌ను మరోసారి ఆశీర్వదించాని పిలుపు

ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు
బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

# బీఆర్‌ఎస్ దూకుడు

లోపలి పేజీల్లో..

**బీఆర్‌ఎస్** ప్రచారంలో దూసుకుపోతున్నది. పార్టీ అభ్యర్థులకు ప్రజా మద్దతు వెల్లువెత్తుతున్నది. ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ, బోధన్, నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్‌కు జనం బ్రహ్మరథం పడుతున్నారు.